నమస్తే తెలంగాణ
సంగారెడ్డి
I | హైదరాబాద్, గురువారం 27 జూన్ 2024 | SANGAREDDY

భూసేకరణ వేగవంతం చేయాలి

ఝరాసంగంలో నిమ్స్ భూ నిర్వహసితులకు చెక్కులు అందజేస్తున్న మంత్రి దామోదర రాజ నర్సింహ. చిత్రంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, కలెక్టర్ వల్లూరి క్రాంతి

- నిర్వాసితులకు చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తాం
- నిమ్జ్‌తో మారనున్న జహీరాబాద్ రూపురేఖలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- నిమ్జ్ భూ నిర్వాసితులకు చెక్కులు అందజేత

ఝరాసంగం, జూన్ 26 : నిమ్జ్ ప్రాజెక్టు పూర్తయితే జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్ ప్రాంతాల రూపురేఖలు మారుతాయని, నిమ్జ్ భూములను కోల్పోయిన ప్రతి రైతును ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలో బుధవారం కలెక్టర్ క్రాంతి వల్లూరి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిసి ఎల్గోయి, ముంగి గ్రామాల 229 మంది భూనిర్వాసితులకు రూ.22.72 కోట్ల పరిహారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నిమ్జ్ కోసం భూములు కోల్పోయిన రైతులకు చట్ట ప్రకారం పరిహారం చెల్లిస్తున్నటుల తెలిపారు. ప్రభుత్వం నిమ్జ్ భూ బాధితులకు అండగా ఉంటుందన్నారు. నిమ్జ్‌లో పెద్ద పరిశ్రమలు ఏర్పాటైతే 3 లక్షల మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. మిగతా భూమిని వేగంగా సేకరించాలని అధికారులనుఆ ఆదేశించారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని కోరారు. యువత స్కిల్స్ మెరుగు పరుచుకోవాలన్నారు. నిర్ణీత గడువులోగా పంట రుణాలు మాఫీ చేస్తామని మంత్రి దామోదర తెలిపారు. నిమ్జ్‌లో భూములు కోల్పోయిన రైతులు దళారులను ఆశ్రయించవద్దని కలెక్టర్ వల్లూరి క్రాంతి రైతులకు సూచించారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే నిమ్జ్ అధికారులను సంప్రదించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన రోడ్లు, మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులను పున:ప్రారంభించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు కోరారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు గతంలో సకాలంలో అందించేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అందించాలన్నారు. మిగతా నిమ్జ్ భూనిర్వాసితులకు కూడా పరిహారం అందించి ఆదుకోవాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు నాగలక్ష్మి, రవీందర్‌రెడ్డి, జహీరాబాద్ ఆర్డీవో రాజు, రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జడ్పీటీసీ వినీల నరేశ్, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, ఉజ్వల్ రెడ్డి, ఉగ్గెల్లి రాములు, తన్వీర్, హనుమంత్‌రావు పాటిల్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, గుండప్ప, పెంటరెడ్డి . ఎంపీటీసీలు , మాజీ సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు చిన్నచూపు!

- గౌరవ వేతనానికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఎదురుచూపులు
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి వేతనాలు రాలే
- జూలై 4తో జడ్పీ చైర్మన్లు, ఎంపీపీల పదవీకాలం పూర్తి
- దిగిపోయేలోగా గౌరవ వేతనాలు వచ్చేనా..?
- ఆశగా ఎదురుచూస్తున్న జడ్పీటీసీలు,ఎంపీటీసీలు

సిద్దిపేట, జూన్ 26(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గాలకు ఎదురు చూపులు తప్పడం లేదు. పథకాలు, ఎన్నికల హామీలు, వేతనాలు..ఇలా అన్నింటికీ ప్రజలకు నిరీక్షించాల్సి వస్తున్నది. ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్లకు ఆరు నెలలుగా గౌరవ వేతనాలు రావడం లేదు. ఇప్పటికే సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి అయ్యింది. ఇక జడ్పీ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీల పదవీ కాలం జూలై నాలుగుతో ముగియనున్నది. గ్రామాల్లో కీలకంగా వ్యవహరించే స్థానిక ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నది. బీఆర్ఎస్ హయాంలో ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనాన్ని అందించి వారికి సముచిత స్థానం కల్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని, పదవీకాలం పూర్తి అయ్యేలోగా తమ గౌరవ వేతనం వస్తుందా..? అని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఆశగా ఎదరు చూస్తున్నారు.

రాష్ట్రంలో 32 జడ్పీ చైర్మన్లు

రాష్ట్రంలో 32 జడ్పీ చైర్మన్లు ఉన్నారు. వీరికి నెలకు లక్ష రూపాయల చొప్పున గౌరవ వేతనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అందించింది. 538 మంది జడ్పీటీసీలకు నెలకు ఒక్కొక్కరికి రూ. 13 వేలు, వీరిలో 32 మంది జడ్పీ చైర్మన్లు పోనూ మిగిలిన 506 మంది జడ్పీటీసీలకు గౌరవ వేతనాన్ని అందించాల్సి ఉంది. ఎంపీపీలు 538 మంది ఉన్నారు. వీరికి ప్రతినెల రూ.13 వేలు ఇవ్వాలి. రాష్ట్రంలో 5,817 మంది ఎంపీటీసీలు ఉండగా, వీరిలో నుంచి 538 ఎంపీపీలు పోనూ మిగిలిన 5,279 మంది ఎంపీటీసీలకు నెలకు ఒక్కొక్కరికి రూ. 6,500 చెల్లించాలి. మండలానికి ఒకరు చొప్పున కోఆప్షన్ మెంబర్ ఉన్నారు. వీరు మొత్తం 538 మంది, జిల్లా పరిషత్‌కు ఇద్దరు కోఆప్షన్ మెంబర్లు ఉన్నారు. మొత్తం జిల్లా పరిషత్‌లకు కలిపి 64 మంది కోఆప్షన్ మెంబర్లు ఉన్నారు. వీరికి ఎంపీటీసీ, జడ్పీటీసీల తరహాలో సమానంగా గౌరవ వేతనం చెల్లిస్తారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు డిసెంబర్ నుంచి నేటి వరకు ప్రభుత్వం గౌరవ వేతనాలు చెల్లించాల్సి ఉంది. మరో 10 రోజులు పూర్తయితే వీరి పదవీకాలం ముగిసిపోతుంది.గ్రామ సర్పంచులు మొత్తం 12,751 మంది ఉన్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ. 6,500 చెల్లించాలి. ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నది. వీరి గౌరవ వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ వేతనాలను త్వరగా విడుదల చేయాలని వారు కోరుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రాధాన్యత ఇచ్చింది. నిధులు,విధులు, గౌరవ వేతనం చెల్లించి సగర్వంగా చూసుకున్నది. కాంగ్రెస్ పాలనలో ఈ ఆరు నెలల కాలంలో గ్రామ పంచాయతీలకు నిధులు రాక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. అభివృద్ధి పనులు కుంటుపడ్డాయి. పారిశుధ్య నిర్వహణ అటకెక్కింది. హరిత హారం చెట్లకు గాలికి వదిలేశారు. వానకాలం ప్రణాళికలు అమలు కావడం లేదు. గ్రామం పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నది. నిధులు లేక ప్రత్యేక అధికారులు ఏమి చేయలేక పోతున్నారు. పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులు ఖర్చుచేసి చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారు. మరి కొందరు పంచాయతీ కార్యదర్శులు బయట అప్పులు తెచ్చి గ్రామ సమస్యలను పరిష్కారానికి చొరవ చూపుతున్నారు.

మమ్మల్ని రోడ్డున పడేయద్దు

- గజ్వేల్‌లో ఐవోసీ ఎదుట ట్రిపుల్ ఆర్ నిర్వాసితుల ఆందోళన
- ఆర్డీవోకు వినతిపత్రం అందజేత
- మంత్రి హామీ ఇచ్చినా నోటీసులు ఇవ్వడంపై ఆవేదన

గజ్వేల్, జూన్ 26: రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణంతో సాగు భూములను కోల్పోయి రోడ్డున పడుతున్నామని, సాగుకు అనుకూలంగా లేని భూముల్లో నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఆర్ఆర్ఆర్ భూనిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధితులు ర్యాలీ తీశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా ఇందిరాపార్కు చౌరస్తా మీదుగా ఐవోసీ కార్యాలయం వరకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఆ తర్వాత ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. గజ్వేల్ నియోజకవర్గంలోని చేబర్తి, నర్సన్నపేట, ఇటిక్యాల, పీర్లపల్లి, ఇప్పగూడెం, వర్గల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు ఐవోసీ కార్యాలయం ఎదుట ఫ్లకార్డులు పట్టుకుని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ బాధితులు ఇటిక్యాల భాస్కర్, ఎల్లారెడ్డి, చేబర్తి సాయిలు, చేబర్తి బాల్‌నర్సయ్య మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ నిర్మాణంతో సాగు భూములు కోల్పోతుండడంతో రైతులకు తీరని అన్యాయం జరుగుతున్నదని, అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాలని ఉగాది పండుగ రోజున రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కలిసి విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. కానీ, ఇప్పుడు రెవెన్యూ అధికారులు భూసేకరణ కోసం నోటీసులు పంపుతున్నారని, మంత్రి మాటకే విలువ లేదా అని నిర్వాసితులు ప్రశ్నించారు. ఉన్న కొద్ది పాటి వ్యవసాయ భూమి రోడ్డు నిర్మాణంలో పోతే ఆత్మహత్యలే దిక్కవుతాయని, ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ప్రధాన కాలువలు, పిల్ల కాలువలు, సొరంగాల నిర్మాణం కోసం చాలా మంది రైతులు సాగు భూములు కోల్పోయారని, మరోసారి భూములు ఇవ్వాలంటే ఇక తమకు ఆత్మహత్యలు తప్ప మరే మార్గం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. ఆందోళనలో బాధిత రైతులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ర్యాలీ తీస్తున్న భూనిర్వాసితులు

డ్రగ్స్ నిర్మూలిద్దాం

సిద్దిపేటలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీస్ కమిషనర్ అనురాధ

- డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ
- సిద్దిపేటలో పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ
- విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

సిద్దిపేట, జూన్ 26: మాదక ద్రవ్యాలను నిర్మూలించి భావితరాలకు డ్రగ్స్ రహిత సమాజాన్ని అందిదామని సిద్దిపేట పోలీసు కమిషనర్ అనురాధ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం సిద్దిపేటలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి పట్టణంలోని నూతన బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు పోలీసు కమిషనర్ కార్యాలయంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి, వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీపీ అనురాధ మాట్లాడుతూ..ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు తీసుకోవడంతో మానసిక స్థితి కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందని, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అంతకు ముందు 'డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు అనే' అంశంపై పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీల విజేతలకు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమావేశంలో సీపీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.పట్టణంలోని అంబిటస్ పాఠశాల విద్యార్థిని ఆర్. .వర్షశ్రీ వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో నిలిచినందుకు సీపీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీ మధు, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, సీఐలు విద్యాసాగర్, లక్ష్మీబాబు, ఉపేందర్, రామకృష్ణ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, రూరల్ ఎస్సై అపూర్వరెడ్డి, పోలీసు, భరోసా సెంటర్ సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

- మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద

మెదక్‌లో జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, జూన్ 26: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద అన్నారు. బుధవారం అంతార్జతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ బాలస్వామి, సీనియర్ సివిల్ న్యాయమూర్తితో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మెదక్ పట్టణంలోని గీతా హైస్కూల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా మార్చుదామని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నివారణకు చట్టాలు కఠినంగా ఉన్నాయని, యంత్రాంగం పక్కాగా అమలు చేయాలని కోరారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ...మత్తుకు అలవాటు పడి విలువైన జీవితాన్ని పాడు చేసుకోవద్దని కోరారు. ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ...డ్రగ్స్‌పై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు ఎవ రూ బానిసలు కావద్దని పిలుపునిచ్చారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్ విడుదల చేశారు. అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్‌చంద్ర గౌడ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రోజా రాధాకృష్ణ శర్మ దంపతులు.చిత్రంలో హరీశ్‌రావు

కేసీఆర్‌ను కలిసిన జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

సిద్దిపేట, జూన్ 26: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ దంపతులు బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుతో కలిసి ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు పుష్పగుచ్ఛం అందజేశారు.

డ్రగ్స్ మహమ్మారిని అడ్డుకుందాం

- సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి, జూన్ 26: సమాజానికి హానికరమైన మాదక ద్రవ్యాల చలామణిని అడ్డుకుందామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేశ్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో పోలీసు శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వయోవృద్ధుల సంక్షేమశాఖల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేశ్ మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమన్నారు. జిల్లా పోలీసు శాఖ D-NAB(జిల్లా నార్కోటిక్ అనాలసీస్ బ్యూరో)టోల్ ఫ్రీ నెంబర్ 8712 656777 కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎక్సైజ్ కమిషనర్ నవీన్ చంద్ర, డీడబ్ల్యూవో లలిత కుమారి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ అల్లం రాజా రెడ్డి, రత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ర్యాలీ పాల్గొన్న విద్యార్థులు. పోలీసులు, మహిళలు

వ్యసనాలకు దూరంగా ఉండాలి

- సిద్దిపేట జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట అర్బన్, జూన్ 26 : విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా, ఓ లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా కృషి చేయాలని సిద్దిపేట జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. బుధవారం 'అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు-అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో ప్రభు త్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి మోడల్ బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ మను చౌదరితో కలిసి జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల నిర్మూలన వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు విక్రయించినా, రవాణా చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ మాట్లాడుతూ.. వ్యసనాల కారణంగా చాలామంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. చదువుపైనే దృష్టిపెట్టి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. అంతకు ముందు 'డ్రగ్స్ నో చెప్పండి' అనే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, డీఆర్‌డీవో జయదేవ్ ఆర్యా పాల్గొన్నారు.

సిద్దిపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, కలెక్టర్ మను చౌదరి

దుబ్బాక అభివృద్ధికి సహకరించాలి

దుబ్బాక సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం
- ప్రజా సంక్షేమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పాటుపడాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి
- కలెక్టర్‌తో కలిసి సమీక్ష

దుబ్బాక, జూన్ 26 : దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నా...ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసేవకే జీవితం అంకితమని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక అభివృద్ధిపై బుధవారం దుబ్బాక ఐవోసీ కార్యాలయంలో కలెక్టర్ మను చౌదరితో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులతో గంటల పాటు సమీక్షించారు. దుబ్బాకలో అన్ని వసతులు, వైద్యసిబ్బందితో వంద పడకల దవాఖాన ఉన్నప్పటికీ మెరుగైన వైద్య సేవలందించడంలో వైద్యాధికారులు విఫలమయ్యారని కలెక్టర్, ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. దవాఖానలో సిజేరియన్లు ఎక్కువగా చేస్తుండడంపై వైద్యాధికారి హేమరాజ్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ కేసులు సిద్దిపేట దవాఖానకు పంపించడంపై మండిపడ్డారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. నియోజకవర్గంలో 'మనఊరు-మనబడి' పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే మంజూరు చేయాలని కోరారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా విద్యాధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, పక్కా భవనాలు లేనిచోట ప్రతిపాదనాలు పంపించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ భవనాలు, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తిచేయాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి అందించాలన్నారు. లబ్ధిదారులకు వీలైనంత త్వరగా సర్టిఫికెట్లు అందించాలన్నారు. ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో బెల్టు షాప్‌లు విచ్చలవిడిగా వెలిశాయని, చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దుబ్బాక మున్సిపల్‌లో మరో 20 మంది పారిశుధ్య కార్మికులను నియామకం చేపట్టాలన్నారు. గతంలో మాదిరిగా ఆర్టీసీ బస్‌లు నడిపించక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ అధికారులు సమస్య పరిష్కరించాలన్నారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ శాఖ అధికారులు సైతం అందుబాటులో ఉండకపోవడంతో రైతులు సాగుపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూ చించారు. వానకాలం ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని యంత్రాంగానికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టర్

దుబ్బాక నియోజకవర్గంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి పథకాలు, కార్యక్రమాలు సజావుగా అమలు చేయాలని కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో చర్చించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి, జడ్పీటీసీలు రవీందర్‌రెడ్డి, జ్యోతి, ఎంపీపీ పుష్పలతాకిషన్‌రెడ్డి, పీఆర్ డీఈ విజయ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, మిషన్ భగీరథ డీఈ విక్రమ్ , సీడీఎస్ సీడీపీవో చంద్రకళ, వ్యవసాయ శాఖ ఏడీఏ శ్యామ్‌సుందర్, మున్సిపల్ కమిషనర్ రమేశ్, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చిట్కుల్ పెద్ద చెరువులో భారీగా చేపలు మృతి

చిట్కుల్ పెద్దచెరువులో మృతిచెందిన చేపలు

పటాన్‌చెరు, జూన్ 26: సంగారెడ్డి జిల్లా చిట్కుల్ గ్రామ పెద్దచెరువులో భారీగా చేపలు మృతిచెందాయి. బుధవారం చేపలు చనిపోయి నీటిలో తేలాయి. మత్స్యకారులు గమనించి నాయకులకు, అధికారులకు తెలిపారు. స్పందించిన జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు (పీసీబీ) హుటాహుటిన వచ్చి పరిశీలించారు. నీటి శాంపిల్స్ సేకరించారు. చెరువు చుట్టూ ఉన్న కాలువలను చూశారు. అనంతరం మత్స్యకారులు తెలిపిన విషయాలను రికార్డు చేసుకున్నారు. పాశమైలారం, ఇస్నాపూర్ వైపు నుంచి వచ్చిన వర్షం నీటి ప్రభావంతో చెరువు నీరు కలుషితమైందని అధికారులకు గ్రామ మత్స్యకారులు తెలిపారు. సమీపంలోని మెడికల్ కళాశాల యాజమాన్యం కాలం చెల్లిన మెడికల్ మందులను తెచ్చి చెరువులో డంప్‌చేశారని అధికారుల దృష్టికి తెచ్చారు. చెరువులో చేపల మృతికి గల కారణాలను పరీక్షల ద్వారా నిర్ధారిస్తామని పీసీబీ అధికారులు చెప్పారు. 10 టన్నుల చేపలు మృతిచెందినట్లుగా అధికారులు తెలిపారు. చిట్కుల్‌లో చేపలు మృతి చెందడం బాధాకరమణి కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మత్స్యకారులకు న్యా